GOLKONDA PATRIKA
HYDERABAD-Dn.

చందా వివరాలు:
సంవత్సరమునకు రు 26-0-0
అర్ధ " 13-0-0
మూడుమాసాలకు 6-12-0
సంపుటము 10
సంచిక 16
వేలీలు 4
విడిపత్రిక 0-1-0

హైదరాబాద్ 16-1-1957 బుధవారము

తెలంగాణా జాతీయదిన పత్రిక

Estd. 1925 Reg. H.45

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ.

ప్రకటన

ప్రఖ్యాత బొంబాయి "దస్తూర్" వారు విద్యార్థులకు, కాలేజీ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, సెంట్రల్ రైల్వే ఉద్యోగులకు దవాఖానా మొదలైన నేత్ర రోగముల చికిత్స నరియైన సులో చనమూలకు ప్రత్యేక కన్నెపను ఇస్తున్నారు.
మలయువారు: ఫోన్ నెంబరు 6136 ద్వారా సంప్రదించండి.

"దస్తూర్" ఆప్టల్ మిల్ రిఫ్రాక్షన్ క్లినిక్.
87. డి, సరోజినీదేవిరోడ్, సికింద్రాబాద్-దు॥

భారతదేశపురోభివృద్ధికి కృషిచేయగలపార్టీ కాంగ్రెసు ఒక్కటే

మరేపార్టీకూడ దేశపరిపాలనాబాధ్యతనుస్వీకరించలేదనినెహ్రూ

పాకిస్థాన్ బ్రతకడం ఇండియాకు ఇష్టం లేదని ఆరోపణ

న్యూయార్కులో నూన్‌గోడు

కాశ్మీర్ యుద్ధ విరమణ రేఖ నడిహద్దుల వెంబడి పాక్ దళాల మోహరింపు

ఐక్యరాజ్యసమితి, జనవరి 15

"పాకిస్థాన్ అస్తిత్వంపట్ల భారతదేశం ఎన్నడూ సుహృద్భావంతో లేదు. ఎప్పటికైనా పాకిస్థాన్ నాశనమైతే చాలునని ఇండియా కోరుకొంటున్నది అందుకే కాశ్మీర్‌ను కావాలని ఇండియా వాదిస్తున్నది." అని పాకిస్థాన్ విదేశాంగ మంత్రి మాలిక్ ఫిరోజ్ ఖాన్ నూన్ అన్నాడు.

నిన్న ఐక్యరాజ్యసమితి పత్రికా విలేఖరుల విందు సమావేశంలో మాట్లాడుతూ మాలిక్ ఫిరోజ్ ఖాన్ నూన్ కాశ్మీర్‌ను తాను పొందడానికి నజాయితీ కారణం చూపించబోతుంటే ఇండియా అన్నిరకాల వాదనలూ చేస్తున్నదని ఆరోపించాడు.

నూన్ తన ప్రసంగంలో ఇండియా రక్షణకు కాశ్మీర్ పనికొస్తుందనే ఏమీ సంబంధంలేదని తెలిపాడు. ఏదైనా ఇండియా రక్షణకు దెబ్బ ఉంటే టిబెట్ ద్వారా ఉండాలి. ప్రధాన [illegible] గనుక తన సమస్యకానరాదు. కాబట్టి ఇండియా వాదనలో అర్థంలేదు. కాని కాశ్మీర్ పాకిస్థాన్ ఉత్తర భాగమే. కాబట్టి ఇండియా తనకు కాశ్మీరు దక్కాలంటుంది. పాకిస్థాన్ అస్తిత్వం దానికిష్టంలేదు. ఎప్పుడు పాకిస్థాన్ నాశనమౌతుందా అని చూస్తున్నది అని ఫిరోజ్ ఖాన్ నూన్ వాపోన్నాడు.

పాకిస్థాన్ కాశ్మీరు [illegible] ఒప్పుదలపై [illegible] కాశ్మీర్ పాకిస్థాన్‌లో కలవరాదని ఇండియా మరో వాదన చూపుతున్నట్లు నూన్ అన్నాడు. అయితే కాశ్మీరు ఒడంబడికకు, కాశ్మీర్ నమూనాకూ సంబంధం తనకేమీ కనిపించలేదనీ, కేవలం కాశ్మీరు కూటమి నుండి పాకిస్థాన్ బయటకు వస్తే మాత్రం ఇండియా మరో కారణం వెదుకకూడదా అనీ నూన్ ప్రశ్నించాడు.

ఐక్యరాజ్యసమితి సేవలను కాశ్మీరులో నిలుపడానికి [illegible] తన రేమీ అభ్యంతరం లేదంటూ ఫిరోజ్ ఖాన్ అలు కాశ్మీర్ ప్రశాంతికి 500 మందిగలకళేం [illegible] గనుక అన్ని సేనలు వైదొలగాలని ఒక ప్రతిపాదన చేశాడు.

కాశ్మీరులో 80వేల భారతీయ [illegible] ఉంటే 12 మంది [illegible] ఒకసైకుడన్నమాట. [illegible] పేరులో ఉన్నవాళ్ళు [illegible] ఇదివల్లనే ప్రజాభిప్రాయాన్ని మన్నించి నూన్ ప్రభావం [illegible] లేకపోతున్నది. నెహ్రూ అంటే ప్రజలకు ఇష్టమే ఉన్నట్లయితే యింత మంది సైనికులు తెచ్చుకొని నలభైకు ప్లెబిసైట్ పెట్టించడం ఇష్టంలేదని కారణమయితే"

అని ఫిరోజ్ ఖాన్ నూన్ అన్నాడు.

అంతర్జాతీయ ఒడంబడికనుభగ్నం చేయడం, ఇచ్చిన వాగ్దానాలు కాదనడమూ జరిగినది కనుక ప్రస్తుత పరిస్థితిలో భద్రతానంఘం జోక్యం కలిపించుకోవాలని తాను భావిస్తున్నట్లు నూన్ పేర్కొన్నాడు.

జనవరి26న కాశ్మీరును పూర్తిగా ఆక్రాంతం చేసుకోవాలని ఇండియా తలపెట్టింది. కాబట్టి యిప్పుడు భీకాపరిస్థితి ఇండియా కల్పించినదే. కనుక కాశ్మీరులో స్వతంత్రమైన ఎన్నికలు జరిపించాలిఅని నూన్ ఆందోళన చెందాడు.

భద్రతా సమితి చర్చలలోగాని ఇతరత్రాగాని పాకిస్థాన్ ఏపక్షం అవలంబించేదీ నూన్ చెప్పడానికి నిరాకరించాడు.

సరిహద్దుల్లో పాక్ దళాలు

శ్రీనగర్, జన 15

పాకిస్థాన్ 700 మైళ్ళ సాడవునగల యుద్ధ విరమణ రేఖ వెంబడి తన దళాలను నిలిపి అక్కడి ప్రజలను భయోత్పాతంలో ముంచెత్తుతున్నదని వార్తలు చేరాయి.

అమెరికా కాంకుల్ని, ఇతర నవీ నాయుధాలను పాకిస్థాన్ యీకొండ ప్రాంతాల్లో వాడగలదో లేదో గాని ఆజాద్ కాశ్మీర్ ప్రజల్లోను కొండజాతులవారిలోను పాకిస్థాన్ యుద్ధోన్మాదాన్ని రేకెత్తిస్తున్నది- ఇండియా దాడి జరుపుతున్నట్లు ప్రచారం చేయడము జెహాద్‌లో పాల్గొనాలని పిలుపు నివ్వడము జరిగాయి-

నడేజాకిస్థాన్‌కోర్కెపై భద్రతా సంఘం కాశ్మీర్ సమస్యను చర్చించగలదు- కాబట్టి కాశ్మీర్ ప్రతినిధి ఒకరు భారతప్రతినిధివర్గంలో ఉండడం మంచికాదా అన్న సూచనకు కాశ్మీర్ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు అనవసరమని జవాబిచ్చారు-

విప్లవం అంటే దౌర్జన్యం కాదు

శాంతినికేతన్, జన 15

విప్లవం అంటే ఎల్లప్పుడూ దౌర్జన్యమనే అర్థమెత్తుతుందా? అన ప్రశ్నను వేసి దానికి ప్రధాననెహ్రూ బోలేపూర్‌లో బహిరంగ సభలో ప్రసంగిస్తూ సమాధానం చెప్పారు.

మూడు రకాల విప్లవాలున్నాయి: 1. రాజకీయ విప్లవం, 2. ఆర్థిక విప్లవం. 3. సాంఘిక విప్లవం- గతంలో బ్రిటిష్‌పై స్వాతంత్ర్యానికై సమరం జరిగింది. ఇప్పుడు సాంఘిక, ఆర్థిక విప్లవాలు జరుగుతున్నవి- ఇవి కూడ స్వాతంత్ర్యసమరం వలె శాంతియుతంగా జరుగుతున్నవి.

దౌర్జన్యం చేసే దోపిడి దొంగ విప్లవకారుడు కాడు. అందువలన విప్లవం అంటే ఎప్పుడూ దౌర్జన్యం అనే అర్థం రాదు అని నెహ్రూ వివరించారు.

మనం సాధించిన అభివృద్ధిని విదేశీయులే గుర్తించగా మనవారు గమనించరేమి?

శాంతినికేతన్, జన 15

భారతదేశ పరిపాలనా బాధ్యతను స్వీకరించి, దేశపురోభివృద్ధికి కృషిచేయగలపార్టీ కాంగ్రెసుతప్పించి మరొకటిలేదని ప్రధాని నెహ్రూ నేడు ఎన్నికల ప్రచారోద్యమాన్ని ప్రారంభిస్తూ ఉద్ఘాటించారు. దేశ స్వాతంత్ర్యాన్ని సాధించి ప్రజల ఆర్థికాభ్యున్నతికి నిరంతరం కృషిచేస్తున్న సంస్థ కాంగ్రెసు ఒక్కటేనని ఆయనన్నారు.

పశ్చిమబెంగాల్ కాంగ్రెసుకమిటీ వారు ఎన్నికల ఉద్యమ ప్రారంభోత్సవ సందర్భంగా బోలేపూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తున్న ప్రధాననెహ్రూ కాంగ్రెసు సాధించిన వాటిని విమర్శించే ప్రతిపక్షాల వైఖరిని ఖండించారు. అమెరికా, రష్యా, చైనా దేశాల ప్రభుత్వాలూ, ప్రజలూ మనం సాధించిన వాటిని అభినందిస్తుండగా మన దేశంలోని ప్రజలు మనల్ని విమర్శించడం వింతగాఉన్నదని ఆయన అన్నారు. వారు ప్రజలకు తుప్పు వాగ్దానాలు చేస్తారు.

ఇతర పార్టీలతో వాదోపవాదాలకు దిగడానికి [illegible] వారులకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెసు కార్యక్రమాన్ని, గత రెండు సంవత్సరాలలో అది సాధించిన ఫలితాలను ప్రజలకు చెప్పండి' అని ఆయన కాంగ్రెసు వాదులకు చెప్పారు.

దేశ ఆర్థికాభ్యున్నతిని సాధించవలసిన ఆవశ్యకతనువివరిస్తూ స్వాతంత్ర్యాన్ని సాధించిన అనంతరం కాంగ్రెసు ఆర్థిక, సాంఘికాభ్యుదయ కృషిలో నియుక్తమైనదని శ్రీ నెహ్రూ అన్నారు.

పశ్చిమదేశాలతో పోల్చితే ఇండియా చాల వీరది కావడం నిజమే. దేశంలోని దారిద్ర్యాన్ని తొలగించాలంటే ఎక్కువ సంపదను ఉత్పత్తి చేయాలి. ఎగుమతి చేయడానికి వీలయ్యేటట్లుగా ఉత్పత్తి హెచ్చించాలి. కాని దానికి తగిన సమయం అవసరం. మనం స్వాతంత్ర్యాన్ని సాధించి కొద్ది సంవత్సరాలే అయినది. ఇప్పుడు కావలసింది అందరూ కష్టించి పనిచేయడం. 36కోట్ల ప్రజల జీవనస్థాయిని హెచ్చించడానికి నిరాదాలు ఉపయోగపడవు. ఎడతెరిపి లేని కృషితో అది జరగాలి.

ఈ సందర్భంలో శ్రీ నెహ్రూ పంచవర్ష ప్రణాళికల్ని ప్రస్తావించి ప్రథమ ప్రణాళికలో తనకొస్తుంతకృషి జరిగిందన్నారు. ఆ ప్రణాళికా

విజయమే ద్వితీయ ప్రణాళికలో ప్రోత్సాహాన్నిస్తున్నది. ఇది తొలి ప్రణాళికకంటే పెద్దది. ఇది ప్రజల దారిద్ర్యాన్ని, నిరక్షరాస్యతను పూర్తిగా తొలగించలేకపోవచ్చు. దానికై మూడు, నాలుగు ప్రణాళికలవసరం. కొందరు రష్యా సాధించిన వాటిని పేర్కొంటారు. కాని రష్యా అభివృద్ధి చెందడానికి పలభై పిండ్లు పట్టిందని వారు చెప్పరు. మన ప్రజలస్థాయిని అభివృద్ధి పరచడానికి కూడ 40 పిండ్లకాలం అవసరమని నేను చెప్పడంలేదు. సాధ్యమైనంత తొందరగా ఆ పని జరగాలి.

దేశపురోభివృద్ధి ఉత్పత్తిపెంపుదలపై ఆధారపడి ఉన్నదని శ్రీ నెహ్రూ అన్నారు. విదేశ దిగుమతుల్ని తగ్గించుకొని మన ఉత్పత్తిని పెంచాలి. గ్రామప్రజల అభివృద్ధికి కమ్యూనిటీ ప్రాజెక్టులు, జాతీయ విజ్ఞాన శాఖలను పెంపొందించాలి.

గత కొద్ది సంవత్సరాలలో అనేక ముఖ్యసంఘటనలు జరిగినవని ప్రధాని అన్నారు. అన్నీ ప్రశాంతంగా జరిగినవి. సంస్థానాలు దేశమంలో విలీనం చేయబడినవి. జమీందారీ విధానం రద్దయినది.

కాంగ్రెసు ఆశయమైన సహకార సోషలిస్టు రాజ్యస్థాపనను ప్రస్తావించి కాంగ్రెసు సమానత్వాన్ని కాంక్షిస్తుందనీ, సంపద పంపిణీని కోరుతున్నదనీ శ్రీ నెహ్రూ అన్నారు. ఒకవర్గానికీ మరోవర్గానికీ మధ్య వ్యత్యాసం ఉండరాదు. మత విషయక వివరాలు కూడ ప్రజలలో బిగ్గర అవసరమని ఆయన అన్నారు ఐక్యతలేనిదే దేశపురోగమించలేదు "సౌభాగ్యవంతమైన భారతదేశ నిర్మాణానికి మనం శంకుస్థాపనం చేశాం" అని ఆయనన్నారు.

పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి డా॥ బి. సి. రాయ్ ప్రసంగిస్తూ దేశాభ్యున్నతి ప్రజా సహకారంపైనే ఆధారపడి ఉందన్నారు- వారి సహకారంతోనే ప్రణాళికలన్నీ అమలుజరుగుతున్నవి.

పశ్చిమ బెంగాల్‌నుండి 21 రాజకీయపార్టీలు, వర్గాలు ఎన్నికలలో పోటీ చేస్తున్నవి.

నగరంలో ఓటుహక్కు తరలివచ్చిన ఉద్యోగులకు లేదు

హైదరాబాద్, జన 15

ఆంధ్రప్రదేశ్‌లో వచ్చే జనవరి ఎన్నికలలో 175 లక్షల 60 వేల 665 గురు ఓటుపేస్తారు.

తెలంగాణాలో 55,33,409 గురు, ఆంధ్రప్రాంతంలో 1, 21, 27, 256 గురు ఓటు వేస్తారు.

ఆంధ్రప్రదేశ్‌లోని 20 జిల్లాల కలక్టర్లూ 35 పార్లమెంటరీ స్థానాలకు రిటర్నింగ్ ఆఫీసర్లుగా పనిచేస్తారు. హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ హయిద్రాబాద్, సికింద్రాబాద్ నగరాలకు రిటర్నింగ్ ఆఫీసర్‌గా పనిచేస్తారు.

ఆంధ్రప్రదేశ్ నిర్మాణం హైదరాబాదుకు తరలివచ్చిన మండి ప్రభుత్వోద్యోగుల [illegible] హైదరాబాద్ నగర జనాభాలో [illegible] స్థానికులున్న వారు ఓటుహక్కు లేక- 1976 మార్చి 1నన ఆధిక్ పేర్లను రిజిష్టరు చేయించవలసిన అప్పటికి వారు నగరంలోనే [illegible]

ఈ విషయాన్ని ప్రధాన ఎన్నికల అధికారిని పశ్చిమగా [illegible] తమ పేర్లు రిజిష్టరయిన చోట్లనూ ఓటుచేయాలని చెప్పారు. పోస్టలు బ్యాలట్ సౌకర్యం [illegible] చేయబడలేదు.

మలక్‌పేట నియోజకవర్గం నుండి అసెంబ్లీకి శ్రీమతి [illegible]

ఆలంపూడ్కీలిని నిలుపడానికి ఎఫ్. కేంద్ర బోర్డు నిర్ణయించింది

ప్రపంచ యుద్ధ ప్రమాదం

నమసిపోయినదని భావించవచ్చునని బుల్గానిన్ వెల్లడి

మాస్కో, జన 15

సోవియట్ యూనియన్ యునైటెడ్ స్టేట్సులు కలహానికి దిగే అవకాశం లేనందున ప్రపంచ యుద్ధప్రమాదంలేదని అది సమసిపోయిందని సోవియట్ ప్రధాని నికోలాయ్ బుల్గానిన్ ఇరాన్ పత్రికా ప్రతినిధి వర్గానికి తెలిపినారు.

సోవియట్ యూనియన్‌లో ఒక నెల రోజులు పర్యటించిన పత్రికా ప్రతినిధి వర్గం బుల్గానిన్‌ను కలసినది.

ఈ ముఖ్య ఈజిప్టుపై జరిగిన బ్రిటిష్, ఫ్రెంచి దాడులూ ప్రపంచ ప్రజా సాయుధ ఘర్షణకు వ్యతిరేకిస్తున్నదని నిరూపిస్తున్నదని బుల్గానిన్ ఈ పత్రికా ప్రతినిధులతో అన్నారట. ఇటీవలగా ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ప్రకటించిన మధ్యప్రాచ్య పథకం అరబులను సైనిక స్థావరాలను సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా సృష్టించ ఉద్దేశించబడినదని అభిప్రాయపడినారు.

నిరాయుధీకరణను నిమానాల ద్వారా తనఖీ చేసే బహిరంగ పథకం ప్రస్తుత స్థితిలో రష్యాకు ఆమోదయోగ్యంగా లేదని, యు- ఎస్- సైనిక స్థావరాలు తన దేశంలోను ఉన్నాయని అయినా ఈ విషయమై ఒక ఒప్పందానికి రావడానికై ప్రయత్నించ గలమని బుల్గానిన్ అన్నారు.

నమ్రద గర్భంలో ధనరాసులు

లండన్, జన 15

మలయా కోస్తాకు సమీపంలో మునిగిపోయిన ఒక జపాన్ నౌక మెరీన్ అమూల్యమైన ధనరాసులతో నిండి ఉన్నదని డైలీహెరాల్డు పత్రిక తెలుపుతున్నది. ఇందు బంగారం, విలువయిన రాళ్ళు, ఆభరణాలు ఉన్నాయి.

జపాన్ ఇంపీరియల్ హ్యాలెఫ్ దోచుకున్న సమయంలో ఈ ధనరాసులు దోచుకున్నవని. బ్రిటిష్ యుద్ధనౌక ఈ నౌకను ఎదుర్కొనడంతో ఇది మునిగి పోయినదని చెప్పబడుతున్నది. ఇప్పుడు ఈ నౌకను వెలికి తీయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి

దౌర్జన్యాలకు వత్తాసు కమ్యూనిస్టుల తంత్రం

మానుకోట తాలూకాలో కాంగ్రెస్ సభలను ధ్వంసంచేసేయత్నాలు

(స్వ- వి-)

మానుకోట, జనవరి 15

డోర్నకల్ నియోజకవర్గమందు కమ్యూనిస్టుల ప్రాబల్యము పూర్తిగా తగ్గిపోయి, కాంగ్రెసు విజయావకాశములు ఏర్పడినవి. కాని కమ్యూనిస్టులు, ప్రజలను భయపెట్టి వారలపై దాడులు జరిపి, ఎన్నికల వాతావరణాన్ని ఎలాగైనా తమ కనుకూలముగా మార్చుకొన వలెనని చూస్తున్నారు. డోర్నకల్ ప్రాంతంలో జరుగు కాంగ్రెసు సమావేశములపై దాడులు జరిపి, కమ్యూనిస్టులు వీరభక్తవాతావరణాన్ని కల్పిస్తున్నారు. ది- 7-1-57 తేదీ రాత్రి కన్నెగుండ్ల గ్రామమునకు డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెసు అభ్యర్థులు శ్రీరూకల రాంచంద్రారెడ్డిగారు వెళ్ళిన సందర్భమున సభలో కొందరు కమ్యూనిస్టులు అల్లరిచేసి సభను చెడకొట్టాలని ప్రయత్నించారు. చేలాది

(4 వ పేజీ చూడుడు)

కళల్ని ప్రోత్సహించి దేశపురా వైభవాన్ని సాధించాలి

ప్రభుత్వం ఈ విషయంలో ఎక్కువ శ్రద్ధ గైకొంటుందని ముఖ్యమంత్రి హామీ

హైదరాబాదు, జనవరి 15

వివిధ కళలను అభివృద్ధి పరచి భారతదేశ పురావైభవాన్ని ప్రాచీన సంస్కృతిని పునరుద్ధరించడానికి ప్రయత్నిస్తున్నామని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేటి సాయంత్రం వాణిజ్య పరిశ్రమల శాఖ డైరెక్టర్ కార్యాలయంలో ద్వితీయ అఖిలభారత చేతివనుల సప్తాహానికి ప్రారంభోత్సవం చేస్తూ పేర్కొన్నారు.

"మనం కళల్ని అభివృద్ధి చేసి కాంపాంయత్నాలి. కేవలం డబ్బే దానిని పునరుద్ధరించలేదు" అని ముఖ్యమంత్రి అన్నారు.

కళల్ని పునరుద్ధరించడానికి ప్రభుత్వం చాల శ్రద్ధ గైకొనవలదని ఆయనన్నారు. భారతీయ కళాకారులలో చాలమంది నిరక్షరాస్యులు కావడం వలన వారికి సహాయపడేందుకు ప్రభుత్వం గైకొన్న వివిధ చర్యలు వారికి తెలియవని ఆయనన్నారు. అందువలన కళాకారులకు సహాయపడి కళోపనరుద్ధరణలో తోడ్పడటం విద్యాధికుల కర్తవ్యం.

భారతదేశపు చేతివనులు చాల ప్రాచీనమైన కళ అనీ, ఆ కళ అంతరించి పోకుండా దాన్ని రక్షించడానికి అన్ని విధాలైన శ్రద్ధగైకొనబడాలి గనుక ఈ సప్తాహం జరుగుతున్నదనీ ముఖ్యమంత్రి అన్నారు.

చేతివనుల ప్రాధాన్యము గుర్తించబడినందున వాటి పునరైభవాన్ని తిరిగి సాధించడం అవసరమని ఆయనన్నారు.

ఇజారా, ఎల్లోరా చిత్రాలనాటి భారతదేశ ప్రాచీన నాగరికతను ప్రస్తావించి మనదేశ నాగరికత ఉన్నతస్థితిలో ఉన్నప్పుడు మిగిలిన దేశాలు చీకటిలో ఉండేవని ఆయనన్నారు. ఆ దేశాలిప్పుడు పురోగమిస్తుండగా మనం వెనుకబడుతున్నాం, అందువలన మనం స్వరితగతిని, యితరులకంటె పదింతల ఎక్కువగా పురోగమించాలి. చేతివనుల పునరుద్ధరణవలన లక్షలాది మందికు పని లభిస్తుందనేగాక కళకు కళాకారులను ప్రోత్సహించడం మన కర్తవ్యమని ముఖ్యమంత్రి అన్నారు.

ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహించిన వాణిజ్య పరిశ్రమలమంత్రి శ్రీ వల్లూరి బసవరాజు ఈ విషయంలోగల ప్రజలదృష్టికి తేవడమే యోక్క ఆశయమన్నారు. [illegible] ప్రోత్సహించడం [illegible] ప్రదేశ్ ప్రభుత్వం [illegible] దనే విశ్వాసాన్ని [illegible] చారు. ముఖ్యమంత్రి [illegible] వస్తువుల్ని కొని వీటిని ప్రో[illegible] చాలనీ, తానుకూడ [illegible] ఆయనన్నారు. గత సంవత్సరం ఈ సంవత్సరం తమ సప్తాహం ఎక్కువ విజయవంతం కాగలదనే ఆశాభావాన్ని శ్రీ రాజు వెలిబుచ్చారు.

వాణిజ్య పరిశ్రమలశాఖ డైరెక్టర్ శ్రీ కె. వి. విద్యాసాగర్ ముఖ్యమంత్రిని ఆహ్వానిస్తూ ఆంధ్రప్రదేశ్ చేతివనుల నిలయమన్నారు. కళాకారులలో 95 శాతి నహకార వ్యవస్థలో ఉన్నారు. ఒకడిజైను కేంద్రం, మ్యూజియంలను నెలకొల్పే విషయం పరిశీలనలో ఉంది.

లక్షలాది కళాకారులు అందం, విలువైనవి అనేక వస్తువుల్ని ఉత్పత్తి చేస్తున్నారనీ ఈ సప్తాహం వారివల్ల ఆసక్తి నికల్గించగలదనీ ఆశాభావాన్ని ప్రకటిస్తూ శ్రీమతి కమలాదేవి ఛట్టోపాధ్యాయ ఒక సందేశాన్ని పంపినది.

శ్రీమతి సుశీలాదేవి, మూతరావు అన్వారీ, జి. హనుమంతరావు గారలుకూడ ప్రసంగించారు. వాణిజ్య పరిశ్రమలశాఖ సంయుక్త డైరెక్టర్ డా॥ ఆర్. వి. రావు వందన సమర్పణం చేశారు.

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనం

హైదరాబాదు

1957 జనవరి 1వ తేదీనుండి ఫిబ్రవరి 10 వరకు

కోళ్ళప్రదర్శనము

1957 జనవరి 17, 18, 19, తేదీలు

ఎంట్రీలు: జనవరి 15 వ తేది ఉ॥ 8-0 గం॥ నుండి సా॥ 4 0 గం॥ వరకు తీసుకోబడును.

బహుమతులు: జనవరి 19 వ తేది సా॥ 5 0 గం॥ ఇవ్వబడును.

న్యూజీలాండ్‌లో ఈడెన్ విశ్రాంతి

శుక్రవారం ప్రయాణం

లండన్, జన 15

బ్రిటిష్ మాజీ ప్రధాని సర్ ఆంథోనీ యీడెన్ న్యూజీలాండ్ ప్రధాని ఆహ్వానంపై న్యూజీలాండ్ వెళ్ళుతున్నారు

బ్రిటన్‌నుండి శుక్రవారం ఆయన బయలుదేరుతాడు.

అంతర్జాతీయ పరిస్థితిలోని తీవ్రత నల్లగుత పడాది యీడెన్ న్యూజీలాండ్, ఆస్ట్రేలియాలు పర్యటనను వాయిదా వేసుకొని ఉన్నాడు కూడా.

రంగస్థలముల ద్వారత

ప్రజలు, మునిసిపాలిటీలు తీర్చవచ్చునని శ్రీ త్రివేది

హైదరాబాద్, జనవరి 15

సాంస్కృతిక మరియు కళాత్మక కార్యకలాపాల విషయమై ప్రజలు ప్రభుత్వంపై ఆధారపడరాదని వారు స్వయంగా ఇట్టివానినిట్లు శ్రద్ధ తీసుకొని అభివృద్ధి పరచవచ్చునని ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ సి. ఎమ్. త్రివేది నిన్న పేర్కొన్నారు.

ఇండియన్ నేషనల్ థియేటర్ హైదరాబాద్ శాఖ ఎగ్జిబిషన్ థియేటర్‌లో ఏర్పరచిన నృత్య ప్రదర్శనానంగానికి అధ్యక్షత వహించారు కర్నూల్- పంగిడి కళలలో ఆసక్తి గల ప్రజలు మునిసిపాలిటీలు ముందుకువచ్చి అన్ని హంగులుగల రంగస్థలములు నిర్మాణంద్వారా వీని కొరతను పూర్తిచేసుకోవాలనివీరు సలహా ఇచ్చారు. ఒక శతాబ్దం క్రితమే పిల్లలో స్థానిక మునిసిపాలిటీలు నిర్మించి వారిన్ని సౌకర్యాలుగల థియేటర్లు ఏర్పరచి ప్రదర్శించారు. అట్లాగే కార్పొరేషన్ మరియు బృహత్ ముంబాయిలవచ్చి థియేటర్‌ను కపాలించుకొన వచ్చునని అన్నారు.

హైదరాబాద్ శాఖ కార్యదర్శి శ్రీ కృష్ణ కుమార్ స్వాగత ప్రసంగంలో ఆంధ్ర ప్రాంతంలో నాటకమొ॥ న సాంస్కృతిక ప్రదర్శనలపై [illegible] పన్ను మినహాయింపు కలదని అట్టి సౌకర్యాలే తెలంగాణా ప్రాంతంలోగూడ కలిగించవలసినదిగా [illegible]రు. దీనికి హాజరయిన ముఖ్యులు [illegible] కమిషనర్ శ్రీ కేదీ, హోం శాఖ కార్యదర్శి శ్రీ. గోపాల్ రెడ్డి, ఎగ్జిబిషన్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ జి. ఎస్. పైలీ కోశే.

తూర్పు పాకిస్థాన్ మంత్రిమండలి

18/- సభ్యుల చేరిక

[illegible] స్వీకారం చేశారు. మంత్రిమండలి సంఖ్య పన్నెండు. అల్పసంఖ్యాక వర్గాలకు చెందిన నలుగురు కలరు. శాంతిభద్రతల శాఖ ఇవ్వబడగలదని భావించబడుతున్నది.

రింగుజోన్
రింగుజోన్ టెలుగు
మంటుమెంటు - లోషను
గాయమర, ఎగ్జిమా, గజ్జి
మొదలైన తదితర చర్మ వ్యాధులకు గత 20 యేండ్ల నుండి ప్రఖ్యాతి గాంచిన అద్భుతమైన చికిత్స.
తయారుచేసినది:
జోన్ కెమికల్ కంపెనీ
బొంబాయి-4.

సు [illegible] పుష్య శు ○
వ 11 50 పుష్య. శ. 1 59
రా వ 7 58 మొ; 9-22 వరకు

అపూర్ణం - పరిపూర్ణం

వాల్మీకి రాముని గురించి జేసిన వర్ణనను బట్టి, ఆయనను మానవ రూపములో మన ము చిత్రించుకుంటే అనేక శంకలు కలుగుతవి. చిన్నతనములో నాకూ అట్లే కలిగినవి. వాలికి అన్యాయం జరగలేదా? సీతను పరిత్యజించుట న్యాయమా? ఈ విధముగా మానవరూపంలో రాముని చిత్రించుకుని ప్రశ్నిస్తే, రాముడు పరిపూర్ణుడు కాడని అనక తప్పదు.

—వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 3280

1957 జనవరి 16

బుధవారము

హైద్రాబాదు విద్యా మహాసభ

(1)

ఈ వారము రాజధాని నగరమున జరిగిన అనేక సమావేశాలలో విద్యా మహాసభ సమావేశము ముఖ్యమయినది. ఈ సమావేశమును ప్రారంభించిన గవర్నర్ గారు భావ ప్రేరకమగు ప్రసంగము గావించినారు. తెలంగాణజిల్లాల వివిధ సమస్యలను గవర్నర్ గారు చక్కగా పరిశీలించుచున్నట్లు యీ ప్రసంగమువలన స్పష్టమగుచున్నది. తెలంగాణం యొక్క అభివృద్ధిని గూర్చి యీ ప్రసంగమునందు ప్రత్యేకముగా పేర్కొనుట గమనించదగిన విశేషము.

అసలు భారత దేశములోనే నిరక్షరాస్యత మిక్కిలి యెక్కువ. ఈనాడు మన ప్రధాన కర్తవ్యాలలో దేశమునందలి నిరక్షరాస్యతను తొలగించుట చాల ముఖ్యమైనది. వయోజనులైన వోటర్లు యెన్నుకొను శాసనసభలకు బాధ్యత వహించు పరిపాలనకల ప్రజాస్వామికము మనది. మన పరిపాలనలో సార్వభౌమాధికారము వయోజనులైన వోటర్లదే. అందుచేత యీ వోటర్లు దేశ శ్రేయస్సుదృష్ట్యా విజ్ఞానవంతులై యుండుట అవసరము. వారు విజ్ఞానవంతులైనప్పుడే తమ కర్తవ్యమును, పౌరబాధ్యతలను చక్కగా నిర్వహించగలరు. కావున మన ప్రజాస్వామికము సక్రమముగా కొనసాగవలెనన్నచో అక్షరాస్యతావ్యాప్తి అత్యవసరము. ఈ దృష్టితో పరిశీలించినప్పుడు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో తెలంగాణము మిక్కిలి వెనుకబడి యున్నది. గవర్నర్ గారు వెల్లడిచేసిన అంకెల ప్రకారము 1953 వ సంవత్సరమున ఆంధ్ర జిల్లాలలో అక్షరాస్యులు నూటికి 15మందికన్న యెక్కువ యుండగా తెలంగాణ జిల్లాలలో అక్షరాస్యులు నూటికి 9 మంది మాత్రమే యుండిరి. ఈ నాడు కూడ యించుమించుగా యిటువంటి నిష్పత్తియే కలదని చెప్పవచ్చును. భారత దేశము, ఆంధ్ర ప్రదేశ్‌లో అక్షరాస్యతా వ్యాప్తి ఇతోధికముగా జరుగవలసియున్నది. విశేషించి వెనుకబడియున్న తెలంగాణ వంటి ప్రాంతాలలో యీ అక్షరాస్యతావ్యాప్తికి, విద్యావ్యాప్తికి ప్రత్యేక శ్రద్ధ తీసుకొనవలసి యున్నది.

విద్యా విషయంలోనే కాదు యితర విధాలుగను అనగా ఆరోగ్య సౌకర్యాలు, రోడ్డు రవాణా సౌకర్యాలు మొదలైనవానిలో తెలంగాణము చాల వెనుకబడి యున్నది. ఈ కారణము వలననే ప్రత్యేక తెలంగాణ ఉద్యమము వచ్చుట జరిగినది. మొత్తమువీద ఆంధ్రప్రదేశ్ యేర్పడి ఆంధ్రులందరు యేకపరిపాలన క్రిందకి వచ్చినారు. కావున ఆంధ్ర ప్రదేశ్‌లోని వెనుకబడిన ప్రాంతాలయొక్క అభివృద్ధికి, ప్రధానముగా తెలంగాణ జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకొనబడుట అవసరము, ఈ విషయమై ఆంధ్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి గారుకూడ చాలసారులు ఉద్ఘాటించి యున్నారు. ఈ దృష్టితోనే రెండవ పంచవర్ష ప్రణాళికలో తెలంగాణమునందు అక్షరాస్యతావ్యాప్తి కొరకు యెక్కువ డబ్బు కేటాయించబడినదని గవర్నర్ గారు వెల్లడిచేసినారు. ఇది ముదావహమైన సంగతి.

ఈ సందర్భమున గవర్నర్ మరికొన్ని సంగతులనుగూర్చి ప్రస్తావించినారు. ఇందులో దేశముయొక్క అభివృద్ధి ప్రణాళికల కొరకు ప్రజలు పన్నుల రూపకముగా యెక్కువ డబ్బు చెల్లించవలసిన ఆవశ్యకత, విద్యావ్యాప్తి కొరకు అధికార సంస్థలు కృషిచేయవలసిన అవసరము మొదలైనవి ముఖ్యమైన సంగతులు. వీనినిగూర్చి కొంచెము వివరముగా పరిశీలించవలసి యున్నది.

ద్వితీయ ప్రణాళిక విజయం

రవాణా విధాన సమర్థతపైనే ఆధారపడి ఉందని పంత్

న్యూఢిల్లీ, జనవరి 13

కేంద్ర మంత్రి పండిట్ గోవింద వల్లభపంత్ నేడిక్కడ రైల్వే జనరల్ మేనేజర్ల సమావేశంలో ప్రసంగిస్తూ భారతదేశ ద్వితీయ పంచవర్ష ప్రణాళిక విజయం యావత్తూ రవాణా విధానంయొక్క సమర్థతపైనే ఆధారపడి ఉందన్నారు.

'మీరు ముడిపదార్థాలు, తయారీ వస్తువులిక్కడ రవాణా చేయవలసి ఉంటుంది. ఈ విషయంలో మీ బాధ్యతలు గురుతరమైనవి' అని శ్రీ పంత్ అన్నారు.

'ఇప్పుడు మనం నూతన శకంలో పురోగమిస్తున్నాం. భారత దేశ పురోగమనంలో మీ భుజస్కంధాలపై పని ఎక్కువపుడుంది.' అని కూడ ఆయన ఉద్బోధించారు.

ప్రపంచ దేశాలలో ఇండియా రైల్వే విషయంలో పురోగమించినదనీ, దీని నిర్వహించడం చాల బాధ్యతతోకూడిన పని అనీ పండిట్ పంత్ అన్నారు.

ఇటీవల జరిగిన రైల్వే ప్రమాదాల్ని ప్రస్తావించి శ్రీ లాల్‌బహదుర్ శాస్త్రి రాజీనామాను చూసి యీనా రైల్వే విధానం సమర్థవంతగా పనిచేసేటట్లు అందరూ ప్రయత్నించాలని శ్రీ పంత్ అన్నారు.

ఎన్నికలు: క్యాత లిక్కలు

కాంగ్రెసునే గెలిపించాలని శ్రీ అమృతరావు అభిభాషణ

(స్వ. విలేఖరి)

గుంటూరు, జన 10

"1947 నుండి కాంగ్రెసు భారత దేశాన్ని ఎన్నో విధాల అనేక రంగాలలో ముందుకు నడిపించింది. ఇకముందు కూడా నడిపించనున్నది. ఈ సందర్భంలో మనకు ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కార్యక్రమాలు ప్రత్యక్షంగా కనిపిస్తునే ఉన్నవి. కాంగ్రెసు ప్రభుత్వాలే ఇంత కాలంగా పరిశీలనా భాగ్యతను స్వీకరించినవి. ఈ అన్ని అంశాల దృష్ట్యా ప్రజలకు కాంగ్రెసు చేసిన సేవ తెలుస్తున్నది. ప్రజోపయోగకరాలైన పనులుచేసి, ప్రజల పురోగమనానికి తోడ్పడుతున్న, కాంగ్రెసును కాదని మరొక సంస్థను రానున్న ఎన్నికలలో గెలిపించటం క్షేమకరంగాదు" అని జిల్లా క్యాత లిక్కల, క్యాత లిక్కల కార్యకర్తల, సమావేశానికి అధ్యక్షత వహిస్తూ శ్రీ తమనంపల్లి అమృతరావు ఆంధ్ర ప్రదేశ్ క్యాత లిక్కల అసోసియేషను సంయుక్త కార్యదర్శి అన్నారు.

కమ్యూనిస్టులను వారిని బలపరచు నట్టి ఇతర పార్టీలను బలపరచటానికి క్యాతలిక్కలు పూనుకోరాదనీ, అలా చేయటం క్యాత లిక్కల మనగుడుపైన పోవుగారి ఆజ్ఞలను, క్యాత లిక్కల శాసనాన్ని ధిక్కరించటమే అవుతుందనీ శ్రీ అమృతరావు హెచ్చరించారు.

శ్రీ దేవదానం వందన సమర్పణతో సమావేశం సమాప్తమయినది.

తెలంగాణాలో జనరల్ ఎన్నికల నిర్వహణ

పద్ధతుల పరిశీలనకై ఉపసంఘం ఏర్పాటు

హైదరాబాదు, జనవరి 15

తెలంగాణాలో జనరల్ ఎన్నికల నిర్వహణకై తీసుకొన వలసిన చర్యలనుగూర్చి ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం మరియు ఆంధ్రమంత్రి మండలి సమావేశం నేటి ఉదయం గాంధీ భవన్‌లో జరిగినవి. దీనికి పి-సి-సి-అధ్యక్షులు ఎన్- నరోత్తమరెడ్డిగారు అధ్యక్షత వహించారు.

జనరల్ ఎన్నికల సందర్భంలో నలభై ఇద్దరికానికి గాను ముఖ్యులు తి నంజీవరెడ్డి, పి- సి- సి- అధ్యక్షులు నరోత్తమరెడ్డి, రెవెన్యూమంత్రి కె-విరంగారెడ్డి, ఇంధనశక్తి మంత్రి కె-విసరసింగరావు, కార్మిక మంత్రి వి-బి- రాజారాంలలో ఒక ఉపసంఘం ఏర్పరచబడినది.

కాంగ్రెసునే గెలిపించాలి

హైదరాబాద్, జనవరి 15

ఎఫ్. వార్డు దళిత జాతీయ సంఘము (ఖైరతాబాదు) అధ్యక్షుడు శ్రీ కె- లక్ష్మయ్యగారు ఇలా వ్రాస్తున్నారు:-

"ఫిబ్రవరి 25 వ తేదీనుండి జరుగబోయే ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపొందునని విశ్వసిస్తున్నాను.

ఎఫ్ వార్డులోనున్న హరిజనులకు కాంగ్రెస్ ఎంతో సహాయము చేసింది మరియు సహాయము చేయుటకు సిద్ధముగా వుంది. నేడు హరిజనులకొరకు కాంగ్రెసు పాటుపడుతున్నది. పెద్ద పెద్ద నాయకులు హరిజనుల కొరకు కారాగారంలో చిక్కారు. ప్రభుత్వం హరిజనుల కొరకు కావలసిన హక్కులు కూడ ఇచ్చినది.

వచ్చే ఎన్నికలలో కాంగ్రెసును తప్పక గెలిపించగలరని నేను ఆశించుచున్నాను.

ఆర్య వైశ్య సంఘం ఎన్నికలు

గద్వాల్, జన 15

శ్రీ కన్యకాపరమేశ్వరి దేవాలయములో కొనిగుప్త (ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్యసంఘ సంయుక్త కార్యదర్శి) గారి అధ్యక్షతన నూతనసంవత్సర ఆర్యవైశ్య సంఘము ఎన్నికలు 12వ తేదీన జరిగెను. శ్రీ కొల్లి లక్ష్మీనారాయణ అధ్యక్షులుగ, శ్రీ గట్టు వెంకటనారాయణ కార్యదర్శిగా కార్యవర్గము ఏర్పడెను. జల్పాహార విందు జరిగినది.

కాంగ్రెస్ గెలుపు ఖాయం

ప్రతిపక్షాలు పరిస్థితిని గమనించాలని నాయకుల హెచ్చరిక

(స్వకీయ విలేఖరి)

మహబూబ్‌నగర్, జన 15

హైదరాబాద్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంటరావు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖా మంత్రులు శ్రీ డి. సంజీవయ్య యీ నెల 11 న ఇచ్చటికి విచ్చేసినారు. వారికి కొరివి రోడ్డువద్ద, శ్రీ నూకల రాందందారెడ్డి (ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి), శ్రీ ఇ. మధుసూదనరావ్ (పరంజ్ జిల్లా కాంగ్రెసు కమిటీ సంఘాధ్యక్షుడు) తదితర కార్యకర్తలు ఘనమైన స్వాగతమిచ్చారు.

సాయంత్రం వారిని 30 జతల ఎడ్లబండిలో కొరవి వీరభద్రస్వామి దేవాలయమునుండి గ్రామ వీధులలో ఊరేగించారు. తర్వాత డి. సంజీవయ్యగారు ఆంధ్ర ప్రదేశ్ బంజారా మహాసభను ప్రారంభించారు.

మహాసభను ప్రారంభించే ముందు మంత్రిగారికి, పి దేశ్ కాంగ్రెసు అధ్యక్షునకు, కొరవిగ్రామ కాంగ్రెస్ మహబూబాబాద్ తాలూకా కాంగ్రెస్ మరియు బంజారా సంఘము లచే స్వాగతపత్రాలు ఇవ్వబడినవి.

స్వాగతపత్రాలకు సమాధానమిస్తూ శ్రీ సంజీవయ్యగారు "మొత్తం ఆంధ్ర ప్రదేశ్ లో 12 లక్షల మంది బంజారాలు నివసించుచున్నారనీ, వారి అభివృద్ధికై ప్రభుత్వం పాటు పడుతున్నదనీ, అయినా ప్రభుత్వము ప్రజలకు సహాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందనీ అన్నారు.

బంజారాలు ఇతర కులములనుండి వెలివేయబడినారనీ, దానికి కారణం వారిలో ఉన్నతవిద్య లేకపోవడమనీ, కావున వారి విద్యాభివృద్ధికి పాటుపడి వారి సాంఘికాభివృద్ధికి దోహదమివ్వాలని ఆయన పిలుపునిచ్చారు.

ఆంధ్రప్రాంతంలో గల సుమారు బంజారాలకు ఏర్పాటుచేసినటువంటి సౌకర్యాలే తిరిగి ఇచ్చటి బంజారాలకు చేయబడుతున్నవని హామీనిచ్చారు. బంజారా పిల్లలను బడికి పంపించాలనీ, భారతీయ పౌరసత్వ పథకములో ప్రజాభివృద్ధికి పాటుపడవలయునని ఆయన కోరినారు.

చివరకు శ్రీ సంజీవయ్యగారు కాంగ్రెస్ అభ్యర్థులకు మీటింగు నిచ్చి బలపరచవలెనని అభ్యర్థించినారు.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నూకల నరోత్తమరెడ్డి ఎం. పి. మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులు మనలో విక్యత చాలా అధికమన్నారు. "ప్రజాభిప్రాయం చూస్తే కాంగ్రెస్ గెలుపు తప్పదని నాకు ధైర్యం కలుగుతోంది- కాంగ్రెస్ పనిని కూడా బలపరంగా నెత్తి నడుద్దదు. మొదట ఆ సమస్యను సాకల్యంగా చర్చించిన తర్వాతనే ఒక నిర్ణయానికి రావడం, పాటించుటకు పూనుకుంటే బాగుంటుంది అనుకుంటవి ఐతే సమస్యలను చర్చించే సందర్భములో అభిప్రాయభేదాలు రావచ్చు అంతమాత్రాన కాంగ్రెస్‌లో అభిప్రాయ భేదాలు ఉన్నవనుకుంటే పొరపాటు. ప్రజా సంస్థయైన కాంగ్రెస్‌లో సమస్యలను క్షుణ్ణంగా చర్చించేందులకు అవకాశమున్నది. దానికి కార్యక్షేత్రమే విశాలాంధ్ర సమస్య అని ఆయన వివరించారు.

మాలో ఏమో అభిప్రాయ భేదాలున్నవని తప్పుడు ప్రచారం చేసే వ్యక్తిరేక పక్షాలు తమ ధోరణిని మార్చుకొనడం చాలా అవసరమని కూడా పేర్కొన్నారు. ఇది గమనించకపోతే ఆంధ్రలో పట్టినగతే తెలంగాణాలోని వ్యతిరేక పక్షాలకు కూడా పట్టుతుందని శ్రీనరోత్తమరెడ్డి అన్నారు.

రాష్ట్రప్రదేశంలో ఎం. రామచంద్రారెడ్డి, టి. హయగ్రీవాచారి, ఇ. మధుసూదనరావుగారలు కూడా ప్రసంగించారు.

సమావేశమునకు శ్రీ తేజసింగ్ రాథోర్ అధ్యక్షత వహించారు.

సోవియెట్ సామ్యవాద రాజ్యాల ఐక్యత

విశ్వశాంతికి దోహదకారి అని పోలెండ్‌లో చౌఎన్‌లై

వార్సా, జనవరి 13

సోషలిస్టు రాజ్యాల మధ్యగల చరిత్రలో వైరుధ్యాలు, భేదాభిప్రాయాలు ప్రస్తుతం నశించిపోయినవి కాబట్టి ఇకముందు సోషలిస్టు రాజ్యాలు, సోవియెట్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రగతిమార్గాలను పోలెండ్ ప్రధానమంత్రి కార్యదర్శి [illegible] ఉద్ఘాటించారు.

శ్రీ చౌఎన్‌లై పోలెండులో అధికార పర్యటన చేస్తున్నారు. వీరు ఇటీవల రష్యావర్యటన చేసివుండిరి. హంగేరీ, ఈజిప్టు దేశాలలో ఇటీవల చెలరేగిన అల్లకల్లోలాలు పాశ్చాత్య సామ్రాజ్యవాదుల దుష్ప్రచారపు భావ వ్యక్తీకరణలనుని శ్రీ చౌ ఆరోపిస్తూ ఇంకా ఇలా అన్నారు:

"నేడు అమెరికా సామ్రాజ్యవాదులు తమ ప్రాబల్యం వలనవిధానాన్ని యాపాలించుకొని ప్రపంచాన్ని ఉద్ధరించాలనే దృక్పథంతో ముఖ్యప్రాధ్యములో సామ్రాజ్యతత్వ విధానాన్ని అవలంబించాలని విశ్వప్రయత్నాలు చేస్తున్నారు" అని వివరించారు.

శ్రీ చౌ ఇక్కడి వైజ్ఞానసాంస్కృతిక భవనంలో సమావేశమైన 3000 మంది ప్రజల సమావేశంలో ప్రసంగిస్తూ నేను నిన్ననే పోలాండ్, పోలెండు ప్రభుత్వాల సంయుక్త పతకటనా శాలను చదివాను నా దృష్టిలో ముందు గగనమండలంలో మసుకుకొని యున్న నిరాశామబ్బు కెరటాలు విడిపోయి ఆకాశం స్వచ్ఛందమైనట్లు గోచరించింది. ఇకనుండి సోవియెట్ సోషలిస్టు దేశాలన్నీ మార్క్సు లెనిన్ చూపిన రాజబాట ననుసరించి సమైక్యంగా పురోగమిస్తాయనడంలో సందేహం లేదు. సోవియెట్ సోషలిస్టు దేశాల సమైక్య సంఘటిత శక్తి పైనే ప్రపంచ శాంతి సౌభాగ్యాలు ఆధారపడి ఉన్నాయని అని అన్నారు. తన సోవియెట్ దేశ యాత్రప్యాదేశాలసాన్నిహిత్యాన్ని పెంపొందించగలదని ఆకాంక్షిస్తూ శ్రీ చౌ, పర్యటనానుభవం నేను ఇక్కడ గుణపాఠంగా నేర్చుకున్నది సాన్నిహిత్యం సఖ్యభావం అవసరమన్న అంశమే! రష్యా, పోలెండ్-హంగేరీ దేశాలలో నా పర్యటన మన మధ్య బిక్యతనూ, స్నేహ భావాన్ని సుదృఢతం చేయగలదని నా విశ్వాసం. అంతర్జాతీయ రంగంలో మన కార్యక్రమాలు భేదాభిప్రాయాలు చెలరేగడం సామాన్యమను విషయం కాని అలాంటి అభిప్రాయ భేదాలవల్ల మనలో అనైక్యత ప్రబలి పరిస్థితులు సమిస్తాయనడానికి నీలుగేదు [illegible] వివరించారు.

శ్రీ చౌఎన్‌లై సందర్శనలో [illegible] గోమల్కా స్వాగత [illegible] ప్రముఖ [illegible] సమావేశంలో వైనాకు సత్యత్వంలభించగలదని ఆకాంక్షించారు.

డా॥ జయసూర్య స్వతంత్ర అభ్యర్థిగా పోటీ

హైదరాబాద్, జన 15

పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎన్. ఎం. జయసూర్య విశాలాంధ్ర వ్యాపారక వర్గంనుండి స్వతంత్ర అభ్యర్థిగా అటు పార్లమెంటుకు, ఇటు శాసన సభకు కూడా పోటీ చేస్తానని తెలుస్తున్నది.

(ఎ. ఎన్. ఎస్.)

శ్రీవందేమాతరం రామచంద్రరావుగారు పోటీనుండి నిరమించాలని విజ్ఞప్తి

జనరల్ ఎన్నికలకు ఆనిఫ్ నగర్ నియోజక వర్గంనుండి శ్రీ వందేమాతరం రామచంద్రరావుగారు స్వతంత్రుడుగా ఎన్నికల పోటీనుండి విరమించుకోవాలని కోరుతూ గత ఆదివారం రోజున హైదరాబాదు గుమాస్తా సంఘం అధ్యక్షులు శ్రీ మనోహరశాస్త్రి, (2) పి వాసుదేవులు (ప్రధాన కార్యదర్శి), ఆర్- కోటేశ్వర్ రావు, అంబాజీరావు ఘనాతే, డి- బాలరాం, హనుమంతరావు గార్లు ఒక సంయుక్త ప్రకటన చేశారు.

ఎన్నికల శిక్షణ తరగతి

నల్లొండ, జన 15

కలెక్టర్ శ్రీ సి-ఎస్ [illegible] శాస్త్రి జిల్లా [illegible] ఉద్యోగులకు [illegible] తేదీన ఎన్నికల శిక్షణ తరగతి నిర్వహించారు. మూడు మైళ్ళదూరం లోగల చర్ల గ్రామం [illegible] రిహార్సల్ జరుపబడింది.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్, బొంబాయి, మైసూరు రాష్ట్రముల లోని బ్యాంక్ కార్యాలయములలో క్యాషియర్లు మరియు గుమస్తాల తాత్కాలిక పదవులకొఱకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

అభ్యర్థులు 1957 జనవరి 1 వ తేదికి 24 సం॥ లోపుగను 18 సం॥ తక్కువ లేకను ఉండి మెట్రిక్యులేషను లేక సమానమైన పరీక్షలో మొదటి తరగతి లేక రెండవ తరగతిలో ఉత్తమస్థాయిలో ఉత్తీర్ణులై ఉండవలెను. నిమ్న తరగతులకు సంబంధించిన అభ్యర్థుల విషయములోను (వృత్తికరమైన నిదర్శనపత్రమును జతపరచవలెను) మరియు ఇతర కార్యాలయకింగ్ వ్యవస్థలనుండి తొలగింపబడిన వారి విషయములోను వయోపరిమితి 1957 జనవరి 1 వ తేదికి 27 సం॥ ముల వరకు సడలింపబడును.

వేతనపుస్కేల్. సర్వీసు నిబంధనలు 1955 (బ్యాంకింగ్ కంపెనీ) పారిశ్రామిక వివాదపు తీర్పునపట్టములో పేర్కొనబడిన ప్రకారము అంగీకరించబడును. అవార్డు ప్రకారము నిర్ణీతమైన భత్యములు కాక నెలకు రు. 57/- ఇనీసతేతనము కలదు. అయితే అభ్యర్థి విద్యాయోగ్యతలు మరియు అతడు నియమింపబడిన స్థలమును బట్టి ఎక్కువ వేతనము ఇవ్వబడును.

దరఖాస్తులు అభ్యర్థుల స్వంతదస్తూరితో వ్రాసి కవరుపైన "సమస్తా పదవికి" లేక "క్యాషియర్ పదవికి" అని గుర్తుంచి చీఫ్ ఎకౌంటెంట్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్ హైద్రాబాద్-(ద) చిరునామాకు 1957 జనవరి 25 వ తేదీ లోపుగ అందునట్లు పంపవలెను.

పదవికొఱకు దరఖాస్తు పంపబడుతున్నదో దరఖాస్తుపారము పై భాగమున స్పష్టముగా వ్రాయవలెను. ఎవరైన అభ్యర్థి తాను గుమస్తాగా, క్యాషియర్‌గా రెండు పదవులకు యోగ్యుడై దరఖాస్తు పెట్టదలచినయెడల, విడిగా రెండు దరఖాస్తులు పంపవలెను.

దరఖాస్తులో ఈ క్రింది వివరములను పూర్తిచేయవలెను.

(ఎ) అభ్యర్థి పూర్తి పేరు.
(బి) తండ్రిపేరు మరియు వృత్తి.
(సి) ఖాయమయిన నివాసస్థలము.
(డి) చిరునామా.
(ఇ) పుట్టినతేది మరియు త్రిస్తుత వయస్సు (వయస్సు సర్టిఫికెట్ కాపీని జతపరచవలెను.)
(ఎఫ్) పుట్టిన స్థలము మరియు పదవి.
(జి) విద్యాయోగ్యతలు; ఈ క్రిందివాటి కాపీలను జతపరచవలెను.
(1) మెట్రిక్యులేషను లేక సమానమైన పరీక్షలో పొందిన మార్కుల మెమొరాండం.
(2) మెట్రిక్యులేషను సర్టిఫికెట్ లేక దానికి సమానమైన సర్టిఫికెట్.
(3) ఉన్నటయితే డిప్లామా లేక డిగ్రీ సర్టిఫికెట్.
(హెచ్) టైపింగు మరియు ఇతర తెలిసిన భాషలు.
(ఐ) వివరము [illegible]
(జె) [illegible] (సమీప మునుపటి నెలరు)

క్యాషియర్ పదవులకు నియమింపబడినవారు సెక్యూరిటీ డిపాజిట్‌గా రు. 500/- కట్టవలెను.

సమోదయిన దరఖాస్తులు గల అభ్యర్థులు కూడా పైనుదాహరించిన వివరముల పేర్కొనుచు నూతనదరఖాస్తులు పంపవలెను.

అభ్యర్థులు ఆరోగ్యవిషయమున అర్హులని బ్యాంకు వైద్యాధికారులు నిర్ణయించిన పిదపనే నియామకం జరుగును.

ఎన్నికయిన అభ్యర్థులు పోటీపరీక్షలో జాల్గొనవలెను మరియు కోరినచో వారి స్వంతఖర్చులతో బ్యాంకు ప్రధాన కార్యాలయము హైదరాబాదు నందు ఇంటర్వ్యూకు హాజరుకావలెను. ఇంటర్వ్యూ సమయమున అనుభవయోగ్యతాపత్రములు దాఖలుపరచవలెను. దాఖలుపరచదలచిన ఇతర యోగ్యతలు, సర్టిఫికెట్ల నకళ్ళను ఇంటర్వ్యూ సమయమున మినిమల్ దరఖాస్తుపారమునకు జతపరచవలెను.

బ్యాంకుకు సంబంధించిన ఆఫీసర్లు లేక డైరెక్టర్లను కలిసి కోరుకొనుట న్యాయముగా గాని లేక ఇతరముగా గాని అనుకూల ప్రచారము చేసుకొనుట అనర్హతలుగా పరిగణింపబడును.

అభ్యర్థుల ఎన్నిక పూర్తిగా బ్యాంకు వారిఇష్టముపైనే ఆధారపడియుండును ప్రత్యేకంగా పోటీపరీక్షకు, ఇంటర్వ్యూకు పిలువబడిన వారితో తప్ప మిగిలిన అభ్యర్థులతో ఎలాంటి ఉత్తరప్రత్యుత్తరాలు జరపబడవు.

గొప్ప వేలం అమ్మకము

ఆబిడ్ రోడ్ పై జమ్‌ఖాన్ మహల్ టాకీస్‌కు ఎదురుగా వ్యాపారాభివృద్ధి గాంచిన ప్రదేశమున గల స్థిరాస్తి 1957 జనవరి 17 వ తేదీ గురువారము ఉ॥ 11-0 గం॥ వేలం వేయబడును. ఆబిడ్ రోడ్‌లో ప్రఖ్యాతినొంది పూర్వము ఇండియా కాఫీహౌస్ వారిస్వాధీనములోనున్న 2300 చ. గజముల స్థలము, దానిలో మంచి బండ్లా, పూర్వము రు. 500/- కిరాయి నిచ్చినట్టిది ప్రదేశమున ధరనిర్ణయము లేక ఎక్కువ పాటదారు స్వాధీనము చేయబడును.

వివరములు గల కరపత్రములు పంచిపెట్టబడుచున్నవి.

జె. మూసా అండ్ సన్స్

ప్రఖ్యాత ఆక్షనర్లు, దివాన్ దేవిడి.

(ఫోన్: 5111)





సాఫీ దివ్యౌషధము!

సుప్రసిద్ధ దేశాల వైద్యులు మేరుంపై ఇళ్ళలో మందులు మాకుల వైద్యానికి పక్షులలో, వృద్ధుల మరియు అధిక గుణాలను దృష్టి యందుంచి తయారు చేయబడును ఇంటి కాలు, చుట్టుపక్కల నిండుగా మేరుంపై ఇది నూరుకు పద్దతుల వలనుండి తయారు చేయబడుటయే గాక వారి అంగములోను విధి పూర్వకమైన ప్రమాదము కెవ్వరును పొట్టలోనికి ప్రవేశించిన తక్షణమే, రెండుపక్షాలవలను త్రోసి వేయుట కొంచించును. మెదడు రక్తమును శుద్ధపరచి, మొత్తము శరీరములో స్ఫూర్తి, చైతన్యమును కలుగ జేయును.

సాఫీ

రక్తమును శుభ్రపరుచుటకు. దివ్యౌషధము
సాఫీ బాటిల్ వెల కేవలము 1 రు. మాత్రమే.
హమదర్ద్ దవాఖాన (ట్రస్ట్) ఢిల్లీ.

అహ్మద్ అండ్ కంపెని. డిస్ట్రిబ్యూటర్స్
హమదర్ద్ దవాఖాన (ట్రస్ట్) ట్రాన్సుబజార్ హైదరాబాదు

పరిపూర్ణ మద్యనిషేధం పరిశ్రమలజాతీయీకరణ

సోషలిస్టు పార్టీ ఎన్నికల ప్రణాళిక

హైద్రాబాదు, జనవరి 13

లోహియా సోషలిస్టు పార్టీ పార్లమెంటరీబోర్డు అధ్యక్షుడు శ్రీ పి.వి. జి. రాజా నేడు ఇచ్చు పార్టీ ఎన్నికల ప్రణాళికను విడుదల చేశారు.

పరిపూర్ణ మద్యనిషేధం, విదేశీ వ్యాపారం, మూలధనాన్ని జాతీయము చేయడం. విలాస వస్తువుల తయారీని తగ్గించడం, మరణశిక్షను రద్దు చేయడం, "రాజ్యాంగాన్ని ప్రజాస్వామికం" చేయడం మున్నగు పార్టీ ఆశయాలు ఆ ప్రణాళికలో వివరించబడినవి.

అవసరమైన చోట్ల భారీ పరిశ్రమలు, సౌకర్యమైనచోట్ల లఘు పరిశ్రమలు ప్రోత్సహించబడాలని పార్టీ పేర్కొన్నది. ఎల్లలుండ్లు మున్నగు వాటిపైన పన్నులన్నిటి రద్దుచేయాలని, పేద రైతులపై ఎక్కువ పన్నులు పడరాదని పార్టీ పేర్కొన్నది. మాజీ సంస్థానాధీశులకు ప్రీపీ పర్సులన్నిటి నిలుపు చేయాలనీ ధనికులపై ఎక్కువ పన్నులు వేయాలనీ పేర్కొనబడింది.

ఇంగ్లీషును పూర్తిగా రద్దు చేయాలనీ, ప్రాంతీయ భాష, హిందీలలో న్యాయస్థాన వ్యవహారాలు జరగాలనీ పార్టీ పేర్కొన్నది.

వ్యవసాయ రంగంలో భూపరిమితిని నిర్ణయించడానికి పార్టీ కృషిచేస్తుందని పేర్కొనబడింది. ఐదుగురు సభ్యులు గల కుటుంబము కూలీలు లేకుండా సేద్యం చేయగల భూమి కుటుంబ కమతంగా నిర్ణయించబడుతుంది. దానికి మూడు రెట్లకంటె ఎక్కువ గల భూమిని తీసుకొని- భూములు లేనివారికి యివ్వడం జరుగుతుంది.

అంతర్జాతీయ వ్యవహారాలలో థాడియా తృతీయ కూటమిని నిర్మించాలని పార్టీ పేర్కొన్నది.

ఇరిగేషన్ మరియు విద్యుచ్ఛక్తి మంత్రి జె. వి. నరసింగరావు మల్కాపూర్‌కు కారులో జనవరి 16న వెళ్ళుతారు. సాయంత్రం పంగారెడ్డికి వచ్చి అక్కడినుండి మెదక్ వెళ్ళి ఆరోజు రాత్రి హైద్రాబాదుకు తిరిగి వస్తారు. జనవరి 17న వీరు గాజులగుండం వెళ్ళుతారు- అక్కడి నుండి నుల్తానాబాద్ వెళ్ళుతారు. జనవరి 18 ఉదయం హైద్రాబాదుకు తిరిగి వస్తారు.

పతితమానవ సేవా సంఘము

ఉచితపాఠశాల ప్రారంభము

సికింద్రాబాదు, జనవరి 13

పతితమానవసేవా సంఘము యాజమాన్యమున సికింద్రాబాదులోని బార్డర్ స్కూలు పేదవిద్యార్థుల సౌకర్యముకొరకు 10-1-57 నాడు ఉచిత ప్రథమ వేటు పాఠశాల ప్రారంభింపబడెను- నాటిసభకు సికింద్రాబాదు పురపాలక సంఘ అధ్యక్షులు శ్రీయుతకందదాస్ మలానిగారు అధ్యక్షతవహించిరి- శ్రీ రంగరాయశర్మ గారు ప్రార్థనచేసిరి- శ్రీయస్-యస్. మూర్తిగారు పదస్యులకు స్వాగతం చెప్పిరి-అనంతరం ఆంధ్రజనత సంపాదకులు శ్రీ కె- సుబ్రహ్మణ్యంగారు సభాప్రారంభము చేసిరి-

అనంతరం సభాధ్యక్షత వహించిన శ్రీమలానిగారు మాట్లాడుతు ఇలా అన్నారు- దేశంస్వతంత్రమయిందని పాత విద్యావిధానము మారి కొత్తవిధానము అవసరమున్నను ఇంకను మనము కొత్తదారిత్రొక్కలేకపోతున్నాము- విద్యార్థులు కేవలం ఉద్యోగ సంపాదన దృష్టితోగాక విజ్ఞాన సముపార్జన దృష్టిలో విద్యాభ్యాసము చేయవలెను- ప్రస్తుత విద్యావిధానం ఆంగ్లేయపరిపాలకుల కాలంలో వారికి అనుకూలంగా వుండేలాగున వారువిర్పాటు చేసినది- ఈ శాలవు విద్యార్థులు కొంతమంది కనీసం శబ్దార్థ తంత్రి కను చూడటం గూడా తెలియని స్థితిలోఉన్నారు- నగరంలో డిగ్రీకళాశాల టౌనుహాలుల స్థాపననుగురించి ప్రస్తావించారు- పతితమానవ సేవా సంఘమునకు వారి కార్యకలాపములలో సర్వదా చేయూతనియ్య గలమన్నారు-

---

లారీ డ్రయివర్లు, క్లీనర్లకు కనీస వేతనాలు

రాయలసీమ మోటారు వర్కర్ల యూనియన్ తీర్మానం

హిందూపురం, జనవరి 15

రాయలసీమ మోటారు వర్కర్సు మరియు జనరల్ వర్కర్సు యూనియన్ ఇటీవలి అత్యవసర సర్వసభ్య సమావేశములో జన్సు సర్వీసులు లారీ సర్వీసులలో పనిచేయువారల స్థితిగతులను దీర్ఘముగా చర్చించి, రోడ్డు ట్రాన్స్‌పోర్టు సర్వీసులను సత్వరం జాతీయము చేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ తగు చర్యలను తీసుకోవాలని తీర్మానించబడినది.

లారీ డ్రైవరుకు కనీస వేతనము రు. 80 లున్ను, దిన బత్తా రు. 3 న్ను, లారీ క్లీనరు కనీస వేతనము రు. 45 లున్ను దిన బత్తా రు. 2-80 లున్ను ఇవ్వాలని లారీ యజమానులను కోరుతూ ఈ విషయమున తగు సత్వర చర్యలు గైకొనాలని రాష్ట్ర ప్రభుత్వమును కోరుతూ తీర్మానం చేయబడినది. మోటారు రవాణా త్రైపాక్షిక విచారణ సంఘ సిఫారసుల మేరకు లారీ కార్మికులకు కూడా కనీస వేతన చట్టములు వర్తింప చేయాలని రాష్ట్ర ప్రభుత్వమును అభ్యర్థించడమైనది.

ఎన్. జి. ఓ. ల వేతనాలు

హెచ్చించడానికి దక్షిణాది రాష్ట్రాల ప్రతిపాదన

న్యూఢిల్లీ, జన 15

ఇతర రాష్ట్ర ప్రభుత్వాల స్థాయికి దక్షిణాదిలోని నాన్‌గజిటెడ్ ఉద్యోగుల వేతనాలను పెంచవలసి ఉన్నదని ఈ ప్రాంతపు రాష్ట్రాలు కేంద్రప్రభుత్వానికి ప్రతిపాదించినవి. దేశంలోని ఇతర ప్రాంతాలకన్నా మద్రాస్, ఆంధ్ర, మైసూర్, కేరళ రాష్ట్రాలలోని ఎన్-జి-ఓ-ల వేతనాలు తక్కువగా ఉన్నాయి.

తమ ప్రతిపాదనల అమలు వరకడానికి కేంద్ర సహాయాన్ని ఈ రాష్ట్రాలు కోరినవి.

పతంగిల ద్వారా ప్రేమ సందేశం

హైదరాబాద్, జన 15

సంక్రాంతి రోజు అడిక్‌మెట్‌లో ఇద్దరు ప్రేమికులు పతంగిలద్వారా ప్రేమ సందేశాన్ని పంపుకొన్నారు. కాని ఈ వ్యవహారం బహిరంగమై వీరు చీవాట్లు తినవలసివచ్చినది.

ఈ ప్రేమికుల వ్యవహారం వారి తలిదండ్రులకు నచ్చక పోవడాన విడదీయబడి పరస్పరం కలిసే అవకాశం లభించకపోవడంవల్ల పతంగిల ద్వారా సందేశం పంపుకొనడమైనది. ప్రియురాలు పతంగి ద్వారా పంపిన సందేశం ప్రియుడు అందుకొనగలిగినా ఈతను పతంగి ద్వారా అందచేయదలచిన సందేశం ఇతరులకు తెలువడంతో కొట్లాటకు దారితీసినది. జరిగిన ఘర్షణ వాస్తవమైన ప్రేమికులెవ్వరు ఇద్దరుండుల్ని ఎదుర్కొనవలసి రాగలదని నిరూపితం చేసినది.

ప్రతిభగల వస్తువులు

ప్రతి ప్రభాత వస్తువు



* అధిక తృప్తిని ఇచ్చును
* చాలా కాలము వచ్చును
* అధిక చౌకముగా ఉండును

కాలమును తగ్గించును
ధరను తగ్గించును

విశేషముగా ఇండియా లోను మరి విదేశములోనూ విక్రయ మగు చున్నవి.

ప్రభాత్ సాలు గ్లాస్‌టంబ్లర్స్ మగ్గులు ప్లేట్స్

తయారు చేయువారు:- GUJARAT

ప్రభాత్ ప్రొడక్ట్స్ కం.,
నోబుల్ ఛేంబర్సు, పార్సీ బజారు మీద, ఫోర్టు, బొంబాయి-1

చూడండి! కొనండి!!

1957 సం॥ దాచేపల్లి డైరీలు!

నిత్యోపయోగానికి అవసరమైన సమాచారం!

ప్రతిదీ కొత్తదే- ఏవేజీలో చూసినా ముఖ్యవిషయాలే!!

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం—

* గవర్నరు- మంత్రులు- ప్రభుత్వాధికారులు:

ప్రభుత్వ చట్టాలు—

★ హైద్రాబాద్ పోర్టుఫీస్ యాక్టు- హైద్రాబాద్ స్టాంప్‌యాక్టు;
★ ఆంధ్రా పోర్టుఫీస్ అండ్ నూట్స్ వాల్యుయేషన్ యాక్టు;
★ హైద్రాబాద్ జనరల్ సేల్స్‌టాక్స్ యాక్టు;
★ ఇన్‌కంటాక్స్- సూపర్‌టాక్స్;
★ ఆక్ట్రాయి డ్యూటీ- ఎస్టేట్‌డ్యూటీ;
★ కంటి-తపాలా సమాచారం- టెలిఫోన్ నంబర్లు

కేంద్ర- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సెలవులు

ఇంకా ఎన్నో ముఖ్యాంశాలతో వెలువడిన

దాచేపల్లి మినియేచర్ డైరీ వెల రు. 2-0-0
పాకెట్ డై. 1-4-0 జేబు రు. 1-0-0

ప్రకాశకులు

దాచేపల్లి కిష్టయ్య అండ్ సన్సు

సికింద్రాబాదు- హైద్రాబాదు- వరంగల్లు.

హైద్రాబాదు అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనము లోని మా నెం. 344 స్టాలును దర్శించండి!

మంచిరకము
క్యాన్ వెస్ మరియు రబ్బరు
పాదరక్షలు.



ప్రఖ్యాత పాదరక్షల దుకాణములన్నిటిలోను దొరుకును.

B.S.C. Quality Shoes

బాటా షూ కంపెని ప్రయివేట్ లిమిటెడ్ చే
తయారు చేయబడినవి.

10 వ మహత్తర సంయుక్త వారము
నారాయణ్ కంపెని వారి

దేవత

తా॥ వైజయంతిమాల, అంజలీదేవి, జమినీ గణేశన్,

ప్యాలెస్ & అజంతా
హైద్రాబాద్. సికింద్రాబాద్.

(Trupix) జనరల్ ఫిల్మ్స్ డిస్ట్రిబ్యూటింగ్ కంపెని రిలీజ్

8 వ గొప్పసంయుక్త వారము
లలితా ఫిలిమ్స్ వారి

చరణదాసి

(తెలుగు)

తారాగణం:- అంజలీదేవి, సావిత్రి, నాగేశ్వరరావు, ఎన్. టి. రామారావు, రేలంగి, ఎస్. వి. రంగారావు,

సాగర్ హైద్రాబాద్
మినర్వా సికింద్రాబాద్.

Trupix శ్రమియా

నేటి రాత్రి నేటి రాత్రి

నూతన దృక్పథములనుచిత్రించిన మహత్తర చిత్రమును నేడే చూడండి.

అన్నపూర్ణా ఫిలిమ్ సమర్పించు

తోడి కోడళ్ళు

(తెలుగు)

తా॥ నాగేశ్వరరావు, సావిత్రి, కుటుంబరావు, రేలంగి, కన్నాంబ, రంగారావు, జగ్గయ్య, రాజసులోచన, సూర్యకాంతం.

నిర్మాతలు:- డి. మధుసూధనరావు సంగీతము:- వేణు.
దర్శకత్వం:- ఆదుర్తి సుబ్బారావు.

దీపక్ మహల్ & ప్యాలస్ హౌటు
హైద్రాబాద్. సికింద్రాబాద్.
రాజరాజేశ్వరి వరంగల్.
నవయుగ రిలీజ్.

(Cima)

నేటి రాత్రి నేటి రాత్రి

కడుపుబ్బ నవ్వు పుట్టించు మహత్తర హాస్య చిత్రము.

రూప్‌కమల్ చిత్రా వారి
"బేగుప్తా"

సంగీతం:
శంకర్ జైకిషన్.

తారాగణం:-
కిషోర్‌కుమార్, షకీల, ముబారక్, రాధాకిషన్, క్రిష్ణకాంత్, టమ్‌టమ్, రాజసేని, హెలెన్, నరేంద్ర.

లిబర్టి హైద్రాబాద్.
రాయల్ హైద్రాబాద్.

శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్.

కలకత్తాలో లామాల రాక

కలకత్తా, జన 15

తిబెట్ నాయకులు దలైలామా, పంచన్ లామాలు ప్రత్యేక రైలులో చిత్తరంజన్ నుండి కలకత్తాకు వచ్చారు. గవర్నరు- ముఖ్యమంత్రి డా॥ బి. సి. రాయ్ గార్లు నగరంలో లేనందున రాష్ట్రార్థిక మంత్రి డా॥ పి. సి. సేన్ వారికి స్వాగత మిచ్చారు.

వారు హౌరా స్టేషన్ నుండి గ్రాండ్ హోటల్‌కు కారులో వెళ్ళారు. ఈ హోటల్‌లో వీరు ఉంటున్న అంతస్థుపై యిక అంతస్థు లేదు- అంటే యీ నాయకులపై మరెవ్వరూ ఎత్తున నివసించే వీలులేకుండా యీ ఏర్పాటుచేయబడింది- లామాలు భారతీయులే కాన్నే స్వీకరిస్తారు- వీరికోసం ప్రత్యేకం వంట సామాన్లు తెప్పించబడ్డాయి-

లామాలు ముట్టుకున్న వస్త్రాలు గాని, మరే వస్తువులుగాని మరొకరు వాడడానికి వీలులేదు- కాబట్టి ఇది హోటల్ యజమానులకు సమస్యగానే ఉంది-

ప్రతివారికి ముఖ్య అవసరమైన

కవిరాజ్ ఎన్. ఎన్. సెన్ వారి

అమృతవల్లి కషాయము:-
రక్తవృద్ధికి దివ్యౌషధము. ఎనీమియా, బలహీనత, చర్మ వ్యాధులు మున్నగు రోగములు నిర్మూలించును. ఈ మందు యొక్క ప్రతిబిందువు రక్తవృద్ధి గావించి మంచి ఆరోగ్యమును కలిగించును.

బృహత్ అమృతవల్లి కషాయము:-
విషపూరితమైన రక్తమును శుద్ధిచేయుటకు అమోఘమైన మందు. వ్రణములు, కాలినపుండ్లు మొ॥ వాటిని వెంటనే నివారించును.

భాస్కరారిష్ట:-
ఫ్లూరసి, పెరూమియా, మున్నగు బాధలను తక్షణము తగ్గించి, దగ్గు, పడిశములకు అద్భుతముగా పనిచేయును. గుండె బలహీనత ఇతర బాధలను నివారించును.

కస్తూరికల్ప రసాయనం:-
గుండె బలహీనత, గుండె జబ్బు స్థానమగుట మున్నగు ఏ విధమైన గుండెజబ్బులకు అమోఘముగా పనిచేయు ఔషధము.

వ్రసూతారిష్ట:-
గర్భిణీ స్త్రీలకు, పసిపిల్ల తల్లులకు దివ్యౌషధము. త్రిసూతి రోగముల నివారించి జీర్ణశక్తిని కలిగించి మంచి ఆరోగ్యమును చేకూర్చును.

అశోకారిష్ట:-
అన్నివిధములైన బాధలతొలగించును. బలవత్తరమైన విటమిను లతో తయారుచేయబడిన ఔషధము. స్త్రీల గర్భాశయ రోగముల నివారించి మంచి ఆరోగ్యమును చేకూర్చును- దీనికి సాటియైన ఔషధము వేరు లేదు- ఒకటి రెండు పర్యాయములు చూచిన మీకే తెలియును-

కవిరాజ్ ఎన్. ఎన్. సెన్ & కో
ప్రయివేట్ లిమిటెడ్
18/ & 19, లోవర్ చిత్‌పూర్ రోడ్, కలకత్తా-1.

నేడు, రేపు సా॥ 2-30 గం॥
ప్రత్యేకమ్యాటినీ ఆటలు:-

"సంసారం" (తెలుగు)

తా: లక్ష్మీరాజ్యం, ఎన్-టి- రామారావు నాగేశ్వరరావు, రేలంగి.

అశోక్ హైద్రాబాద్.

Trupix

జనవరి 18 తేది శుక్రవారము నుండి
గొప్ప విడుదల.
కుటుంబములకు అత్యుత్తమ చిత్రము.
నేషనల్ పిక్చర్స్ సమర్పించు
"పరాశక్తి"
[తెలుగు]

తారలు: శివాజీగణేశన్, జూ. శ్రీరంజని, రాజసులోచన, లంకా సత్యం, బాపినీడు, సుబ్బారావు, పండరీబాయ్.
సంభాషణలు: బాలగుమ్మడి పద్మరాజు.
దర్శకత్వం: కృష్ణపంజా. పాటలు: సముద్రాల.
ఏ. వి. యమ్. స్టూడియో.
ఒకే పర్యాయము:
ప్యారడైజ్ & కమల్
సికింద్రాబాద్. హైద్రాబాద్.
చౌదరి వరంగల్. క్రిష్ణా నల్గొండ.
Trupix కర్నాటక్ ఫిల్మ్స్ విడుదల.

కమ్యూనిస్టుల దౌర్జన్యం

(1 వ పేజీ తరువాయి)

ప్రజలు సమక్షమున వారి ప్రయత్నములు కొనసాగలేదు. శ్రీ బోయిన పల్లి గోపయ్య కాంగ్రెసు అభిమాని పథకు వస్తుండగా తేలనీలయ్య అను కమ్యూనిస్టు నాయకుడు మరియు అతని అనుచర కమ్యూనిస్టులు దాడిచేసి, దెబ్బలు కొట్టినారు. కాంగ్రెసు వాలింటియర్లను కమ్యూనిస్టులు గ్రామములు తెలవల దారులు కాచి కొట్టినారు. ఎన్నికల సందర్భములో కమ్యూనిస్టులు పూర్తిగా దౌర్జన్య చర్యలకు పూనుకొని భయోత్పాత పరిస్థితులు కల్పించి కాంగ్రెసు ప్రచారమును అరికట్టి ఓటర్ల బెదిరించి తమ కనుకూల పరిస్థితులు కల్పించుకొనజూస్తున్నారు. కాంగ్రెసు ఉన్నత వర్గాలవారు యీ విషయములను దృష్టియందుంచుకొని ఎన్నికల ప్రచార కార్యక్రమము తగురీతిగా రూపొందించవలసి యున్నది. ఎన్నికల ప్రచారము శాంతముగా జరిగి ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటుహక్కును వినియోగింప గలుగు నిర్భయ పరిస్థితులు కల్పించుటకు ప్రభుత్వము తగు చర్యలు తీసుకొనుట చాలా అత్యవసరము.

మానుకోట తాలూకాలో రెండు నియోజక వర్గములందు డోర్నకల్ నియోజక వర్గమునుండి కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ మాకల రామచంద్రారెడ్డి, చిల్లంచర్ల నియోజకవర్గమునకు శ్రీ యం-యస్- రాజలింగం నిర్ణయించబడినారు. కమ్యూనిస్టు అభ్యర్థులుగా శ్రీ కొండవల్లి గోపాల్‌రావు మరియు తీగల సత్యనారాయణ పోటీ చేయుచున్నారు. నామినేషన్ తేదీ వినవచ్చినప్పటి నుంచి స్వతంత్ర అభ్యర్థులు రంగములోకి వచ్చుచున్నారు. వారిలో ముఖ్యముగా శ్రీ జన్నారెడ్డి జనార్దన్ రెడ్డి, శ్రీ డాక్టరు ఆర్-యస్-మూర్తి, శ్రీ నల్లపు పిచ్చయ్య మొదలగు పదిమంది పేర్లు వినవచ్చుచున్నవి. శ్రీ శ్రీ డాక్టరు ఆర్-యస్- మూర్తిగారు మాజీ మంత్రి రామచంద్రారెడ్డిగారితో పోటీ చేయ నిశ్చయించినట్లు వారి అనుచరులవల్ల తెలియుచున్నది. వారికి ప్రోగ్రెసివ్ గ్రూప్స్ మరియు పి-యస్-పి- పక్షకారము లభించినట్లు తెలియుచున్నది. అవసరమునిపించిన పి-డి-యఫ్- వారు తమ అభ్యర్థిని ఉపసంహరింపజేసి డా॥మూర్తిగారిని బలపరచ మన్నట్లు తెలియ వచ్చుచున్నది. తీవ్రమయిన పోటీ జరుగగలదు. ఎం- ఎస్. రాజలింగంగారికి కూడా స్వతంత్ర అభ్యర్థి పోటీ ఉండగలదని తోచుచున్నది.

అల్జీరియా పరిస్థితి

ముప్పది మంది తిరుగుబాటు దారుల వధ

అల్జీర్స్, జన 15

ఫ్రెంచి భద్రతా పోలీసు గత 24 గంటలలో ముప్పది మంది తిరుగుబాటుదారుల చంపినది. తిరుగుబాటుదారుల దాడులు గత వారంనుండి ఏమీ లేకుండా ఉండెను. తిరుగుబాటుదారుల దాడులవల్ల ఎనిమిది మంది మరణించారని 22 మంది గాయపడినారని తెలుపబడుతున్నది. అల్జీర్స్‌లో పోయిన శుక్రవారం నుండి ఇప్పటివరకు కేవలం రెండు సంఘటనలు జరిగినవి.

సంతోష వార్త

పోయిన యౌవ్వనము మరియు ఆరోగ్యము సంపాదించి మరల సుఖమయ జీవితానందమును పొందే యోగ్యత సంపాదించుకొనుటకు నేడే ప్రఖ్యాత డాక్టర్ చౌహాన్ గారితో వెంటనే కలవండి. వారు హైద్రాబాదుకు వచ్చియున్నారు. డాక్టర్ గారు తమ 40 ఏండ్ల అనుభవము చేత నేలకొలది నిరాశచెందిన యువ్వనులు మరల జీవించుటకు ఉత్సాహము గల్గునట్లు చేసిరి. రోగులకు సువర్ణావకాశము.

సంప్రదింపు సమయములు:
ఉదయం 8 నుండి రాత్రి 8 గంటల వరకు-
(కుల్దీప్ మెడికల్ హాల్)
డాక్టర్
ఎన్. ఏ. చౌహాన్
నాంపల్లిదర్వాజ, బాగేశమ్‌రోడ్,
నాంపల్లి.

ఎరువుల కొనుగోలుకు రు.310 లక్షల ఋణం

ఆంధ్రప్రదేశ్ కర్షకులకు యివ్వడానికి కేంద్రఅంగీకారం: ధనాదాయపంటలపై శ్రద్ధ

హైదరాబాదు, జన 15

కేంద్రప్రభుత్వం 310 లక్షల డబ్బు ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయదారులకు 1957-58 పాత సంవత్సరంలో ఎరువుల ఉపయోగంకొరకు అల్పకాల ఋణరూపంలో ఇచ్చుటకు అంగీకరించినట్లు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయశాఖమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి పత్రికావిలేఖరులతో అన్నారు. దీనితోపాటు కేంద్రప్రభుత్వం రాష్ట్రవ్యవసాయదారులు ధనాదాయపు పంట అనగా పొగాకు, వేరుశెనగ, చెరకు, పత్తి మొదలగునవి పండించుకొనుటకొరకు ఎకరం ఒక్కంటికి రు. 150 చొప్పున ప్రత్యేక ఋణరూపంగా ఇవ్వడానికికూడ అంగీకరించినట్లు వ్యవసాయమంత్రి విలేఖరులకు తెలిపారు.

సాగర ప్రాంతాలు ధనాదాయ పంటలకు చాల అనుకూలములు కనుక ప్రభుత్వమే యీ సంవత్సరం శ్రీకాకుళం, విశాఖపట్టణం, కృష్ణా, గుంటూరు జిల్లాలలో సుమారు 15 వేల ఎకరాలలో ధనాదాయపు పంటను పండించుటకు కృషి చేయగలదని శ్రీ తిమ్మారెడ్డి వ్యక్తపరచారు. ప్రభుత్వం ధనాదాయ పంటను ఎక్కువగా అభివృద్ధి పరచుటకు ప్రత్యేక శ్రద్ధనైకొనగలదనీ, కారణమేమనగా యీ పంటవల్ల విదేశాలలోఉన్న మనఖజానాలలో డాలర్లు పెరుగగలవని శ్రీ తిమ్మారెడ్డి గారు పాత్రికేయులకు సవివరంగా చెప్పారు.

విమాన ప్రమాదంలో నల్గురి మృతి

లాంగ్‌బీచ్ (కాలిఫోర్నియా), జన 15

నిన్న యిక్కడి ఒక పారిశ్రామిక ప్రాంతంలో అమెరికా నౌకాశ్రయం తెంపిన 'స్కైరైడర్' విమానం ప్రమాదం పాలైనందున ఒక పైలట్ మరి ముగ్గురు చనిపోయారు.

ఈ విమానం ఒక బుక్ బైండర్ పాపుమీద కూలింది. దుకాణం తగులబడిపోయింది. (యు.పి.ఐ)

రేడియో

హైద్రాబాద్

411.0 మీటర్లు (730 కిలోసై)

గురువారం, జనవరి 17

ఉ॥ 6-50 సుప్రభాత్ (రి), 7-00 (తె-వా), 7-15 కార్యక్రమ వివరణ, శ్రీమద్భక్తి విజయం (రి), 7-45 క-వా, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ఎ. కన్నన్ (రి), ఖయాల్ లలిత్ (విలంబిత్, ద్రుత్), 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12 30 బుద్ధ జయంతి వాద్య సమ్మేళనము (ఎ.రి), రవిశంకర్, టి-కె జయరామ అయ్యర్, 12-50 మ-వా, 1-00 శ్రీసంసార్ (హిందీ, ఉర్దూ), 1-45 వెణువు (రి), 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

3-45 పాఠశాలలకు, 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 సుగమ సంగీతము (ఎ-రి), 5-40 స్థానిక ప్రకటనలు, 5-45 హిందూస్థానీ సంగీత పాఠం, 6-00 నంగమేశ్వర్ రావ్ గడ్కర్: ఖయాల్ (విలంబిత్ (ఎక్ తాల్) ద్రుత్ (తీన్ తాల్), 6-30 గ్రామసీమ (స్త్రీలకు) విశ్వప్రేమ: పురాణములలో ప్రపంచము, శిరోమణి రామాయణపఠనము, వార్తలు, అభిప్రాయాలు, బజారు ధరలు, వాతావరణము, 7-00 తె-వా, 7-15 గ్రామసీమ, భారత పునర్యుగాథలు: సుషేణ, పిల్లలకే స్వరాజ్యం వస్తే (రి), ఇది మీకు తెలుసునా? 7-30 దైనందిన జీవితములో: తిట్లు, దీవెనలు ప్రపంచము, 7-45 మీ ఉత్తరాలకు జవాబులు, 7-50 పి. సోమేశ్వరరావు: వీణ పి. సుబ్బారావు: జృంభంగం, 8-30 ప్రసారగీత్ (ఎ-రి) (ఢిల్లీనుండి రిలే), 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 10 00 హిందూస్థానీ సంగీత కచేరీ, గిరిజా దేవి (బనారస్), డా॥ హీరాబాయ్ (బరోడా), 11-00 ప్రసారసమాప్తి-

ఇండో-పాక్ ట్రేడ్ చర్చలు

మూడేండ్ల ఒప్పందానికి ప్రతిపాదన

న్యూఢిల్లీ, జనవరి 15

నేడిక్కడ ప్రారంభమైన ఇండో-పాకిస్తాన్ వ్యాపార మహాసభ 3 రోజుల సమావేశంలో పాకిస్తాన్ ప్రతినిధివర్గం ఇండియాతో మూడేండ్ల వ్యాపార ఒప్పందాన్ని ప్రతిపాదించినది.

ఈ ప్రతినిధివర్గానికి నాయకుడు పాకిస్తాన్ వాణిజ్యపరిశ్రమలమంత్రి అజల్ మన్సూర్ అహ్మద్ ప్రసంగిస్తూ ఒక సంవత్సరపు ఒప్పందం ఎవరికీ ప్రయోజనకరం కాదన్నారు.

భారతప్రతినిధివర్గపు నాయకుడు శ్రీ మురార్జీ దేశాయ్ పాకిస్తానీ ప్రతినిధి వర్గాన్ని ఆహ్వానించారు.

ఉభయ నాయకుల ప్రసంగాల అనంతరం వ్యాపార ఒప్పందాలలోని వివిధ అంశాల పరిశీలనకు అధికారులతో కూడిన మూడు కమిటీలు నియమించబడినవి. మొదటిది సాధారణ వ్యాపార ఒప్పందం, రెండవది కమ్యూనిటీ రవాణాల సమస్యలు, మూడవది సరిహద్దు వ్యాపారాన్ని పరిశీలిస్తాయి.

కవల సోదరులం

"ఇండియా పాకిస్తాన్ భారత మాతకు జన్మించిన కవల పిల్లలు. సోదరులు ఒకోసారి కలహించవచ్చు. కాని ఆ కలహం వెనుక ఎల్లప్పుడూ సోదరభావం ఉంటుంది" అని ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో కాశ్మీర్ సమస్య చర్చకు రానున్న సమయంలో అజల్ మన్సూర్ అహ్మద్ నేడు ఢిల్లీలో అన్నారు. పొరుగుదేశంతో మంచి వ్యాపార సంబంధాల్ని నెలకొల్పడంద్వారా ఈ భావాన్ని వ్యక్తపరచాలని పాకిస్తాన్ వాంఛిస్తున్నదనిఆయనన్నారు

మహారుద్ర యజ్ఞం

ఉడిశ్యాల, జన 15

షాద్‌నగర్ తాలూకాలోని ఉడిశ్యాల గ్రామంలో దివ్య జీవనసంఘ ఆధ్వర్యాన ప్రపంచ శాంతికై మహారుద్ర యజ్ఞం, అఖండ మహామంత్ర సంకీర్తన నిప్తాహం శ్రీ శివానంద స్తంభ ప్రతిష్ఠ ఈ నెల 31 నుంచి ఫిబ్రవరి 7 వరకు జరుగగలదు.

నేటి రాత్రి నేటి రాత్రి
6 వ మహత్తర వారము
క్రిష్ణా పిక్చర్స్
"సాహస- వీరుడు"
(తెలుగు)
తారాగణం:- భానుమతి, ఎమ్. జి. రామ్‌చంద్రన్,
రాజేశ్వర్ కమల్ లక్ష్మి
సికింద్రాబాద్. హైద్రాబాద్. వరంగల్.
TRUPIX) ఫ్రియా విడుదల.

6 వ సంయుక్త వారము.
భాగ్యోదయాపిక్చర్స్ వారి
"ఇన్‌సాఫ్"
తా॥ నళినిజయవంత్, అజిత్, తివారి, దుర్గాఖోటె.
యాకుత్ మహల్ జియా
హైద్రాబాద్. మల్లేపల్లి.
మనోహర్ సికింద్రాబాద్.
హేమలీల పిక్చర్స్ 2538 రాష్ట్రపతిరోడ్ సికింద్రాబాద్.

అద్భుత ఆకర్షణీయ శ్రావ్యమైనసంగీతము, వినోదములతో నిండిన గాథ.
కాశ్యప్ ప్రొడక్షన్స్
"ఆస్ - బాస్"
తా॥ నళినిజయవంత్, అజిత్, ఉపాకిరన్, ఉల్లాస్, ప్రాణ్.
సంగీతము: హనన్‌లాల్ భగత్‌రామ్.
నిర్మాత దర్శకుడు: డి. డి. కాశ్యప్.

దిల్‌షాద్ టాకీస్ ఫోన్ నెం. 4750.
18-1-57 నుండి. చిత్రా టాకీస్ సికింద్రాబాద్.
(దిల్‌షాద్ ప్రయివేట్ లిమిటెడ్ విడుదల)

జనవరి 18 వ తేది శుక్రవారము నుండి గొప్ప విడుదల.
హృదయములకరగించు అత్యుత్తమ చిత్రము
దీప్ & ప్రదీప్ ప్రొడక్షన్స్ వారి
ఏక్ ఫూలక్

18 నిముషముల గేవాకలర్ సన్నివేశములు
తారాగణం: ప్రదీప్‌కుమార్, వైజయంతిమాల, అనితగుహ, రాజేంద్రకుమార్, లలితాపావర్, ప్రాణ్, ఓంప్రకాశ్.
సంగీతము:- హేమంత్‌కుమార్.
ఒకే పర్యాయము:
ప్రభాత్ హైద్రాబాద్. అజంతా సికింద్రాబాద్.
తాజ్ మహల్ హైద్రాబాద్.
ప్రవేశరుసుము:- 2 4-0, 1-8-0, 1-3-0, 0-15-0, 0-10-0, 0-6-0.
నోటు:- అన్ని థియేటర్లలో ఉ॥ 10-0 గం॥ నుండి 1-0 గం॥ వరకు హెచ్చుతరగతులకు అడ్వాన్స్ బుకింగ్.
(Cinna) సి సి ఎ ఫిల్మ్స్ కార్పొరేషన్ రిలీజ్.

Edited Printed Published by N. Narotham Reddy M. A. at the Golkonda Publications Limited Hyderabad, Dn.